నెరవేరనున్న చిరకాల స్వప్నం

మెదక్ పిల్లికొటాల్‌లో మెడికల్ కళాశాల పక్కా భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్ రాజ్

రామాయంపేటలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

- మెడికల్ కాలేజీకి అనుమతులు రావడం శుభ పరిణామం
- పక్కా భవనానికి త్వరితగతిన చర్యలు
- అభివృద్ధిలో జిల్లాను ముందుంచుతా
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు
- పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ రాహుల్ రాజ్
- రామాయంపేటలో 129 కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మెదక్, (నమస్తే తెలంగాణ)/ మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 11: మెదక్ ప్రజల చిరకాల కోరిక మెడికల్ కళాశాలకు ఢిల్లీ నుంచి అనుమతి లభించిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం పిల్లికోటాల్‌లోని మెడికల్ కళాశాల భవనాన్ని సందర్శించారు. కళాశాల పక్కా భవన నిర్మాణానికి పిల్లికోటాల్‌లోని స్థలాన్ని కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. మెడికల్ కళాశాల అనుమతికి కృషి చేసిన మంత్రి రాజ నర్సింహ, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానన్నారు. పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రావు, ముత్యంగౌడ్, హాఫీజోద్దీన్, రవి, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గోవింద్, పవన్ శ్రీకర్, శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, లింగం, లక్ష్మీనారాయణగౌడ్, సమియొద్దిన్ పాల్గొన్నారు.

రామాయంపేట అభివృద్ధికి కృషి చేస్తా

రామాయంపేట, సెప్టెంబర్ 11: మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. క్రీడలను ప్రారంభించి, ఓ ఫంక్షన్ హాల్‌లో 129 కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ప్రగతి ధర్మారం, కోనాపూర్ గ్రామాల్లో న్యాక్ ఆధ్వర్యంలోని కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కుట్టు శిక్షణ తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం కుట్టుమిషన్, గుర్తింపు సర్టిఫికెట్ అందజేస్తారన్నారు. పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ.రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో నిర్మాణాల తొలిగింపు

ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెలను తొలిగిస్తున్న రెవెన్యు అధికారులు

వెల్దుర్తి, సెప్టెంబర్ 11: ప్రభుత్వ భూమి కబ్జా చేసి వేసిన గుడిసెలను జేసీబీతో కూల్చివేసినట్లు మాసాయిపేట ఆర్ఐ ధన్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసాయిపేట మండలంలోని అచ్చంపేట గ్రామ శివారులో సర్వే నం.142లో సుమారు 21.30 ఎకరాల భూమి ఉన్నదని, గ్రామ నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారన్నారు. వరంగల్ నుంచి వ్యాపారం కోసం వచ్చిన వ్యక్తి ఆ సర్వే నంబర్‌లోని కొంత భూమిని కబ్జా చేసేందుకు గుడిసెలు వేయించాడు. అనంతరం సిమెంట్ పలకలతో రేకుల షెడ్లు నిర్మించాడని తెలిపారు. విషయం తమ దృష్టికి రావడంతో వాటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చినా ఎలాంటి స్పందిన లేకపోవడంతో బుధవారం జేసీబీతో తొలిగించామని తెలిపారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ హెచ్చరించారు.

ఈజీఎస్ పనులపై కేంద్ర బృందం పర్యవేక్షణ

మాట్లాడుతున్న సీనియర్ ఆడిటర్ మాలకొండయ్య, ఎంపీడీవో రఫీకున్నీసా

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 11: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి పథకంలోని పనులపై ఈ నెల 18 నుంచి కేంద్ర ఆడిటింగ్ బృందం పర్యవేక్షించనున్నట్లు సీనియర్ ఆడిటర్ మాలకొండయ్య తెలిపారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 2019-2024కు గాను చీలపల్లి, టెంకటి, ఆరెపల్లి, మూసాపేట, గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనులతో పాటు పంచాయతీరాజ్ సీసీరోడ్లపై కేంద్ర బృందం పరిశీలన చేసి నివేదిక అందజేస్తామన్నారు. మండలంలో 15 రోజుల పాటు పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఎంపీడీవో రఫీకున్నీసా, ఆడిటింగ్ సిబ్బంది శ్రీనివాస్, వంశీకృష్ణ, ఎపీవోలు మైపాల్‌రెడ్డి, నవాజోద్దీన్ ఉన్నారు.

చిన్నారులకు అండగా నిలిచిన యువత

నిజాంపేట, సెప్టెంబర్ 11: నిజాంపేటలో రెండేండ్ల క్రితం కరోనాతో తల్లి, కొన్ని రోజుల వ్యవధిలో అనారోగ్యంతో తండ్రి శ్రీను, తాత మృతి చెందడంతో చిన్నారులు సుప్రియ, సుమశ్రీ అనాథలుగా మారారు. నిజాంపేట యూత్ సభ్యులు వారికి అండగా నిలిచి చందాల రూపంలో రూ.63,500లు సేకరించారు. వారికి బుధవారం అందజేశారు. మరి కొంతమంది దాతలు ముందుకొచ్చి వారి చదువులకు సాయం అందించాలని కోరారు. గ్రామ యూత్ సభ్యులు సిద్ధిరాంరెడ్డి, ప్రసాద్, స్వామి, బాబు, మహేశ్, నాగరాజు, మనోజ్, మధు, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యంతో పట్టుబడిన వాహనం

అల్లాదుర్గం, సెప్టెంబర్ 11: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన అల్లాదుర్గం పోలీస్టేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద బుధవారం జరిగింది. ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరువు నుంచి పిట్లంకు బొలెరో వాహనంలో 3.5 టన్నుల రేషన్ బియ్యం తరలిస్తుండగా అల్లాదుర్గం ఐబీ చౌరస్తా వద్ద పట్టుకున్నారు. బొలెరో డ్రైవర్ కదావత్ శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని శంకరంపేట గోదాంకు తరలించారు.

చెరువులను పరిశీలించిన పురపాలిక చైర్మన్

రామాయంపేట, సెప్టెంబర్ 11: మున్సిపాలిటీలోని గణేశ్ నిమజ్జన ప్రాంతాలు కొచ్చెరువు, సర్వాయికుంటలను చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. చెరువుల వద్ద లైటింగ్, గజ ఈతగాళ్లు, నిమజ్జనం కోసం భారీ క్రేన్లను ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ బందోబస్తు, పారిశుధ్య కార్మికులు చెరువుల వద్దే ఉండాలని ఆదేశించారు. ఆయ న వెంట మేనేజర్ శ్రీనివాస్, లైన్‌మెన్ మైస య్య, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

హామీల నుంచి దృష్టి మళ్లించేందుకు హైడ్రామా

మాట్లాడుతున్న రాఘవేందర్ గౌడ్

తూప్రాన్, సెప్టెంబర్ 11: ఎన్నిక హామీలు నెరవేర్చడం చేతగాక హైడ్రా పేరుతో హైడ్రామాకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని బద్నాం చేసేందుకే రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఇస్తానన్న రూ.15 వేల రైతు భరోసా, రూ.4 వేల పింఛన్, రైతు భరోసా ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో హరీశ్‌రావు కృషితో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తున్నదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్తార్, సత్యలింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ రవీందర్‌కు ఘన వీడ్కోలు

నర్సాపూర్, సెప్టెంబర్11: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 8 ఏండ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రిన్సిపాల్ రవీందర్ బీహెచ్ఈఎల్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఆయనకు లెక్చరర్లు, విద్యార్థులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో తాజా ప్రిన్సిపాల్ శేషాచారి, లెక్చరర్లు పాల్గొన్నారు.

చేగుంట: కర్నాల్‌పల్లిలో హనుమాన్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

రామాయంపేట: బైక్‌పై గణేశుడిని ఊరేగిస్తున్న క్రీడాకారులు

గ్రూప్ లీడర్ భర్తపై మహిళా సభ్యుల దాడి

తూప్రాన్, సెప్టెంబర్ 11: స్వయం సహాయక బృందానికి చెందిన గ్రూప్ లీడర్ బ్యాంకులో డబ్బులు చెల్లించకుండా వాడుకున్నదని గ్రూప్ లీడర్ తో పాటు ఆమె భర్తపై మహిళా సభ్యులు దాడికి పాల్పడిన ఘటన తూప్రాన్ పరిధిలోని పడాలపల్లిలో జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీలోని పడాలపల్లికి చెందిన డ్వాక్రా సంఘం గ్రూప్ లీడర్ కానుకుంట మినీ ఆరు నెలలుగా బ్యాంకులో డబ్బులు చెల్లించడం లేదని, గ్రూపు సభ్యులు ఆరోపిస్తూ ఆమె భర్తను చెట్టుకు కట్టేసి కొట్టా రు. మినీ తల్లికి ఆరోగ్యం బాగులేక కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటోంది. గ్రూపు సభ్యులు 20 రోజులుగా మినీ ఇంటికి తిరుగుతూ కానుకుంట భిక్షపతిని చిట్టీ డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేశారు. తన భార్య ఊర్లో లేదని, వచ్చాక లెక్కలు చెబుతామని చెప్పా డు. మంగళవారం రాత్రి భిక్షపతిని అడ్డగించి డబ్బుల గురించి అడిగి, మొకద్దం పాండరి, కానుకుంట సురేశ్, డప్పు రాములు, నంది రాములు, నర్సింగరావులు కలిసి భిక్షపతిని చెట్టుకు కట్టేసి కొట్టారు. భిక్షపతి ఫిర్యాదుతో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. సుమారు రూ. 6 లక్షల సొమ్మును సొంతానికి వాడుకున్నారని, మినీ, భిక్షపతిలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్యాభర్తలపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధ్యతలు సక్రమంగా నిర్వహించుకోవాలి

మాట్లాడుతున్న మెదక్ డీఆర్డీవో శ్రీనివాస్‌రావు

చేగుంట, సెప్టెంబర్ 11: మహిళా సంఘాలు బాధ్యతను సక్రమంగా నిర్వహించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీవో శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండలంలోని వీవో లు, పోతాన్‌శెట్టిపల్లి గ్రామ మహిళా సంఘాల సభ్యులతో ఏపీఎం లక్ష్మీనర్సమ్మ ఆధ్వర్యం లో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా లక్షా 33 వేల మహిళలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సంఘాల అభివృద్ధికి అహగాహన కల్పించారు. మహి ళా శక్తిలో భాగంగా గొల్లపల్లి జేత్రంతండాలో కోడి పిల్లల యూనిట్‌ను పరిశీలించారు. ఆయనతో పాటు డీపీఎం ప్రకాశ్, ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, సీసీలు, వీవోఏలు ఉన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో చిన్నారెడ్డి

చేగుంట:సెప్టెంబర్11: ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న భూమి పత్రాలను పంచాయతీలో నమోదు చేసుకోవాలని చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు. మండలంలో ఎల్ఆర్ఎస్‌కు 1614 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారు తమ పత్రాలను తీసుకుని రావాలని, స్థలానికి సంబంధించిన హద్దులు కనిపించేలా ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి స్థలాన్ని ఎంపీడీవో, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో, ఈవో నరేశ్ సూచించారు.

స్కూటీ అదుపు తప్పి యువకుడు మృతి

సాయికిరణ్ (ఫైల్)

అల్లాదుర్గం, సెప్టెంబర్ 11: స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన ఘటన అల్లాదుర్గం పోలీస్స్టేషన్ పరిధిలోని రాంపూ ర్ వద్ద బుధవారం చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. జోగిపేటకు చెందిన సాయికిరణ్(28) పెద్దశంకరంపేట నుంచి జోగిపేట వైపు వెళ్తున్న క్రమంలో రాంపూర్ వద్దకు రాగానే స్కూటీ అదుపు తప్పి కిందపడిపోయింది. దీంతో సాయికిరణ్ తలకు తీవ్రంగా గాయమైంది. వెంటనే చికిత్స నిమిత్తం 161 నేషనల్ హైవే ఆంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జూదగాళ్లు అరెస్టు

శివ్వంపేట, సెప్టెంబర్ 11: మండల కేంద్రమైన శివ్వంపేటలో జూదగాళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. శివ్వంపేటలోని వినాయక మండపం వద్ద రాత్రి 9గంటల ప్రాంతంలో పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో పంబాల సంతోష్, వడ్ల ప్రభాకర్, లస్కర్‌స్వామి, వజ్జ హరిప్రసాద్, కుమ్మరి శ్రీకాంత్‌లు ఉన్నారు. వీరి నుంచి రూ. 41,500 నగదు, 52 కార్డులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

పాపన్నపేట, సెప్టెంబర్11: బాలింతలు, గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సక్కుబాయి తెలిపారు. బుధవారం మండలంలోని కొడపాకలో పోషణ్ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాలింతలు గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కొడపాక అంగన్ వాడీ టీచర్లు గంగమణి, పద్మ, గాజులగుడెం, చిత్రియాల టీచర్లు షకీరాబేగం పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట మండలంలోని తిరుమలాపురం వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆర్య వైశ్య సభ్యులు

ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

కేజీబీవీ పాఠశాల ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, సెప్టెంబర్11: విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం పాపన్నపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ గణిత ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం వసతి గృహాల్లో గదులు, స్టాక్‌రూమ్, వంటలు పరిశీలించారు. సకాలంలో సిలబస్‌ను పూర్తి చేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. వార్డ్‌ను సందర్శించి పేషంట్లతో మాట్లాడారు.

నాణ్యతలేని రేషన్ బియ్యంపై విచారణ

రాంపూర్‌లో విచారణ చేపడుతున్న డీఎస్‌వో సురేశ్‌రెడ్డి

అల్లాదుర్గం, సెప్టెంబర్ 11: ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యంలో అక్రమాలు, నాసిరకం బియ్యం సరఫరాపై జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి విచారణ చేపట్టారు. ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న రేషన్ బియ్యంలో అక్రమాలు జరుగుతున్నాయని, నాసిరకం బియ్యం అందజేస్తున్నారని గోదాం ఇన్‌చార్జిపై చర్యలు తీసుకోవాలంటూ రాంపూర్‌లో రేషన్ లబ్ధిదారులు నిరసన చేపట్టారు. దీనిపై స్పందించిన డీఎస్‌వో సురేశ్‌రెడ్డి బుధవారం గ్రామంలో విచారణ చేపట్టారు. వినియోగదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాసిరకం, ముక్కిన బియ్యం సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్న సమయంలో అక్కడే ఉన్న పెద్దశంకరంపేట గోదాం ఇన్‌చార్జి దత్తురెడ్డి మధ్యలో కలుగజేసుకుని వారిపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. గోదాం ఇన్‌చార్జి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం అక్రమాలు, నాసిరకం బియ్యంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని డీఎస్‌వో తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, సెప్టెంబర్11: మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనాలపై అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. రాయారావు చెరువు వద్ద బారికెడ్లు విద్యుత్ దీపాలు, క్రేన్, తాగునీరు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

నర్సాపూర్, సెప్టెంబర్ 11: గణేశ్ నిమజ్జనంలో ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై లింగం పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశ్ పండుగను, నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. గణేశ్ మండపాల వద్ద, నిమజ్జన సమయంలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పోలీసులు భద్రతాపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాన్ని పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ బదిలీ

చేగుంట, సెప్టెంబర్11: చిన్నశివునూర్ లైన్‌మెన్ ఎ.బాలయ్య ఉద్యోగోన్నతితో తూప్రాన్‌కు బదిలీ అయ్యారు. దీంతో చేగుంట విద్యుత్ ఏఈ రాములు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీరు వంశీ, లైన్‌మెన్ స్వామి, శ్రీనివాస్, ఎల్ ఎంలు శ్రీనివాస్, శ్రీశైలం ఉన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేశ్

నిజాంపేట, సెప్టెంబర్ 11: కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నందిగామకు చెందిన ఆకుల రమేశ్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీను, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు.

నేడు మండల స్థాయి క్రీడాపోటీలు

శివ్వంపేట, సెప్టెంబర్ 11: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో మండల స్థాయి క్రీడోత్సవాలను గోమారం పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు. మొదటి రోజు బాలుర విభాగం, రెండో రోజు బాలికల విభాగంలో క్రీడలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అండర్ 14, 17 విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, డీఈవో రాధాకిషన్ హాజరుకానున్నట్లు తెలిపారు.

కారు అదుపు తప్పి ఒకరు మృతి

సూర్య నాయక్

చిలిపిచెడ్, సెప్టెంబర్ 11: తిరుపతికి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపు తప్పి కారు బోల్తా పడి, ఒకరరు మృతి చెందిన ఘటన చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్ గన్య తండాలో జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్య తండాకు చెందిన సూర్యనాయక్ (35) భార్య మంజుల, పిల్లలతో కౌడిపల్లి మండలం పీరియా తండాకు చెందిన స్నేహితులు, వారి కుటుంబీకులతో తిరుపతికి వెళ్లారు. మంగళవారం తిరుపతిలో దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి వస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల దగ్గర సిరివెళ్ల గ్రామం వద్ద కారు బోల్తా పడి సూర్య నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగితా వారికి తీవ్ర గాయ్యాలయ్యాయి. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

వెల్దుర్తి, సెప్టెంబర్ 11: చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన చేగుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాసాయిపేట మండలంలోని రామంతాపూర్ గ్రామ శివారు 44వ జాతీయ రహదారిపై గత నెల 27న గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వ్యక్తిని గాంధీ దవాఖానలో చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియరాలేదని, సుమారు 40 ఏండ్ల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

వెల్దుర్తి, సెప్టెంబర్ 11: వెల్దుర్తిలోని కస్తూర్బా పాఠశాలలో కొన్నేండ్ల నుంచి విధులు నిర్వహించిన పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. వీరిని బుధవారం కస్తూర్బా పాఠశాలల ఎఫ్ఎస్‌వో విజయలక్ష్మి, జీసీడీవో సుకన్య, ఎంఈవో యాదగిరి, ఎస్‌వో ఫాతిమా సత్కరించారు.

శివ్వంపేట, సెప్టెంబర్ 11: మండలంలోని గూడురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఈవో బుచ్యానాయక్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ ప్రతినిధి డాక్టర్ వంశీ కృష్ణ బుధవారం స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.

ముదిరాజ్‌ల హక్కులను సాధించుకుందాం

రామాయంపేట, సెప్టెంబర్ 11: హక్కులు సాధించుకునేందుకు కొట్లాడాలని మహాసభ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు అన్నారు. బుధవారం పట్టణ శివారులోని పెద్దమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, RAJALINGARI LILAVATHI (New Name), RAJALINGARI LILA DEVI (Old Name), R/o. H.No. 5-64, Dommat (V), Doulthabad (M), Siddipet Dist., T.S. I have Changed My Name from RAJALINGARI LILA DEVI to RAJALINGARI LILAVATHI. NT-331610

★I, RAJALINGARI RAMA (New Name), RAJALINGARI RAMA DEVI (Old Name), R/o. H.No. 5-64, Dommat (V), Doulthabad (M), Siddipet Dist., T.S. I have Changed My Name from RAJALINGARI RAMA DEVI to RAJALINGARI RAMA. NT-331610

గమనిక: క్లాసిఫైడ్